TELTEL/12233

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 35 గురువారం, నవంబర్ 28 2024, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

### పింఛన్ కోసం వృద్ధులు
# పడిగాపులు

- నాటి ప్రభుత్వంలో ఠంఛన్ వచ్చేది..
- కాంగ్రెస్ హయాంలో 20 దాటినా రాని పరిస్థితి
- ట్విటర్ వేదికగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 27 :** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా మందు బిళ్లలు, ఇంటి నిత్యావసరాలు పింఛన్ డబ్బులతో తెచ్చుకునేవారని, కానీ కాంగ్రెస్ పాలనలో అది సాధ్యం కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ఏలుబడిలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. నెలానెలా సరైన సమయంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని

మిగతా 2లో...

### వరంగల్ జిల్లాలో
# జడ్పీల గందరగోళానికి తెర

- అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు
- హనుమకొండ, వరంగల్ జడ్పీల ఏర్పాటు
- స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**వరంగల్, నవంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు పాలకవర్గాల గడువు ముగిసిపోవడం, త్వరలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధిలోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం

మిగతా 2లో...



### ప్రజాపాలన అంటే
# నిర్బంధాలా..?

నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?

కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత

వివరాలు 2లో

### నాది బీజేపీ
# డీఎన్ఏ..

- ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు
- ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు

మిగతా 2లో...



### గౌతమ్ అదానీపై
# గందరగోళం..

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం
- అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
- అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
- కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెత్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో

మిగతా 2లో...

### కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి
# విభేదాల్లేవు

**మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం**
**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి



పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

మిగతా 2లో...

### దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు
# దిగొచ్చిన రేవంత్ రెడ్డి



**లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో - వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు**
**నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట - డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం**
**విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది - సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు**
**ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


**హైదరాబాద్, నవంబర్ 27:** తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం...

మిగతా 2లో...

### రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు
# మత మార్పిడి

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు?

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక,



సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి,

మిగతా 2లో...



### డిసెంబర్ నెలలో స్కూళ్లకు భారీగా
# సెలవులు

హైదరాబాద్, నవంబర్ 27: తెలుగు రాష్ట్రాల్లో దసరా నుంచి స్కూళ్లకు సెలవులు ఎక్కువగా వస్తుంటాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో దసరా సెలవులు వచ్చాయి. దీపావళి కూడా అక్టోబర్ నెలలోనే వచ్చింది. దీంతో అక్టోబర్ లో స్కూళ్లకు ఎక్కువగానే సెలవులు వచ్చాయి. నవంబర్ లో పండుగలు లేకపోవడంతో పూర్తిగా బడికి వెళ్లిన స్టూడెంట్స్ కు మళ్లీ సెలవుల సీజన్ ప్రారంభం

మిగతా 2లో...

### బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..

వివరాలు 2లో

## హైకోర్టు ఆదేశాలపై
# ఉత్కంఠ

# సంపాదకీయం

## ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?

విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు పక్రియ వచ్చింది. టెండర్ల పక్రియ మొదలు కావడంతో ఇక రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేటట్లు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొచ్చు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు.

ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించి దక్షిన కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎ÷-లోర్లు ఉంటాయి. క్కడ దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాధికారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాఫ్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, అడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం.

దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్శబ్దం

గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ - జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు.

÷న్న చిన్న విషయాలకే అగ్గి బుగ్గి అన్నట్టుండే ఆంధ్ర రాజకీయాల్లో ఎంత వివాదం రేగాలి? ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువంటిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్.

దానీ ఎపిసోడ్, అందులోనూ ఆంధ్రతో ఉన్న బంధం గురించి జాతీయ స్థాయి మీడియాలో చర్చ జరుగుతున్న వేళ అసెంబ్లీలో చంద్రబాబు క్లుప్తంగా స్పందించారు. జగన్ మీద ఎప్పుడూ మాట్లాడే ఆరోపణలకే పెద్దపీట వేసి అదానీ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి గౌతమ్ అదానీ అత్యంత దగ్గరి వ్యక్తి. ఇక ఎన్‌డీఏలోనూ చంద్రబాబు ఉన్నారు. నరేంద్ర మోడీతో ఆయన రాజకీయ సావాసం చేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోనూ టీడీపీ, బీజేపీలు భాగస్వాములు. ఇప్పుడు అదానీ మీద ఆరోపణలు చేస్తే నరేంద్ర మోదీ మీద మాట్లాడినట్లే అనుకోవచ్చు. అందువల్ల చంద్రబాబు నాయుడు అదానీ ఇష్యూ గురించి మాట్లాడేందుకు పెద్దగా ఇష్టపడటం లేదనిభావించాలి. చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటానికి మరొక కారణం కూడా ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెడితే, ఇప్పుడు చంద్రబాబు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల అదానీ గ్రూప్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నుంచి ఈ విషయంపై తీవ్రంగా స్పందన ఆశించలేం. మొత్తంగా ఇటు ఆంధప్రదేశ్ రాష్ట్రంలోని పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి, అటు ప్రధాని నరేంద్ర మోదీకి ఇబ్బంది కలగకుండా ఉండటానికి చంద్రబాబు నాయుడు నామమాత్రంగా స్పందించారని అనుకోవచ్చు. ఏదేమైనా అదానీ ముడుపుల కేసు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 1,750 కోట్ల రూపాయలు అదానీ నుంచి డబ్బులు తీసుకుందని చంద్రబాబు నాయుడుకు వకాల్తా పుచ్చుకునే మీడియా సంస్థలు వార్తలు ప్రచురిస్తున్నాయి. కానీ చంద్రబాబు గట్టిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే జగన్ గురించి మాట్లాడితే అదానీ గురించి మాట్లాడినట్టే.. అంటే అద్గి÷నైల్‌గా నరేంద్ర మోడీ గురించి మాట్లాడినట్టే. ఇది బాబుకు ఇరకాటమే. వాస్తవంగా చూస్తే చంద్రబాబు సీరియస్‌గానే స్పందించాలి. ఎందుకంటే ఆ ఆరోపణ చిన్నది కాదు. గత ప్రభుత్వంలోని కీలక అధికారి తీసుకున్నారన్నది నిజమే అయితే అది ప్రజల సొమ్ము.. ఈ విషయమై చంద్రబాబు కేసు కూడా పెట్టొచ్చు. కానీ అదానీకి దెబ్బ తగిలితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్న బీజేపీతో బాబు కలిసి ఉండటం వల్ల అదానీ వ్యవహారంలో ఆయన ఇరకాటంలో పడ్డారు. క ఈ ఆరోపణల మీద వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా నేరుగా స్పందించలేదు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజు ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. ఆదానీ ముడుపులు ఇచ్చినట్టు మీడియాల్లో వచ్చిన వాదనలు, వార్తలపై పార్టీ పరంగా వివరణ, ఖండన మాత్రం నాలుగురోజుల కిందటే వెలువడింది.

(మొదటి పేజీ తరువాయి)

## గౌతమ్ అదానీపై

మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వారాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్ డివిజన్ కర్క్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్ ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తు న్నానని, అందుకే ఎస్‌సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్ క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్‌గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

## డిసెంబర్ నెలలో స్కూళ్లకు భారీగా సెలవులు

అయ్యింది. డిసెంబర్ నెలలో దాదాపుగా 9 రోజులు సెలవులు వస్తున్నాయి. వీటిల్లో 7 సెలవులు ప్రభుత్వ హాలీడేస్ కాగా... రెండు ఐచ్ఛిక సెలవులుగా ఉన్నాయి. ఇక మిషనరీ స్కూల్స్ లో 10 రోజులు హాలీడేస్ ఇచ్చే అవకాశం ఉంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా మిషనరీ పాఠశాలల్లో అదనపు సెలవులు ఉంటాయి. డిసెంబర్ నెలలో పాఠశాలలకు భారీగా రానున్నాయి. డిసెంబర్ లో 5 ఆదివారాలు, ఒక రెండో శనివారం, క్రిస్మస్ హాలీడే కలిపి 7 రోజులు హాలీడేస్ ఉన్నాయి. కొన్ని పాఠశాలలకు క్రిస్మస్ ముందు లేదా తర్వాత రోజు కూడా సెలవు ప్రకటిస్తారు. దీంతో సెలవులు 8 రోజులకు చేరాయి. మిషనరీ పాఠశాలలకు విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం 5 రోజులు సెలవులు ప్రకటించింది. డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఐదు రోజులు హాలీడేస్ మంజూరు చేశారు. డిసెంబర్ లోని 5 ఆదివారాలు కలిపి మొత్తం 10 రోజులు మిషనరీ పాఠశాలలకు సెలవులు రానున్నాయి. రెండో శనివారం సెలవుతో కలిపితే వీటి సంఖ్య 11కు చేరుతుంది. ఇక జనవరిలో సంక్రాంతి సెలవుల సందడి ఉంటుంది. డిసెంబర్, జనవరి సెలవులు పూర్తైన తర్వాత విద్యార్థులు పరీక్షల సన్నద్ధత మొదలవుతుంది. ఏపీలో క్రిస్టియన్ మైనారిటీ విద్యాసంస్థలకు డిసెంబర్ 22 నుంచి 29 సెలవులు ఇచ్చే అవకాశం ఉంది. ఏపీలో మరోసారి స్కూళ్లకు వరుస సెలవులు వచ్చే అవకాశాలున్నాయి. వర్షాకాలంలో భారీ తుపానులు, వరదల కారణంగా భారీగా సెలవులు వచ్చిన సంగతి తెలిసిందే. మరోసారి ఏపీకి తుపాను ముప్పు పొంచివుండటంతో అప్రమత్తం ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. దీంతో వర్షప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించే అవకాశం వుంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీ, తమిళనాడుతో అండమాన్ నికోబార్ దీవులపై ఎక్కువగా ఉంటుదని ఐఎండీ తెలిపింది. ఏపీలోని దక్షిణకోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది.

## నాది బీజేపీ డీఎన్ఏ..

తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు

పేర్కొన్నారు. ఈ క్రమంలో నిత్యం ఎక్కడో చోట పింఛన్ల కోసం రోడ్డెక్కుతున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో పింఛన్ వృద్ధులు రోడ్డెక్కి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో నెలనెలా సక్రమంగా పింఛన్ వచ్చేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చినంక పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని వాపోయారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీసుల్లో ఇచ్చేవారని.. నవంబర్ 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండురోజుల్లోనే వచ్చేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వృద్ధులు శాంతించారు. తెలంగాణాలో పింఛన్ల కోసం కోసం వృద్దులు రోడ్డెక్కుతారని ఎవరు అనుకున్నారు.. టంచన్‌గా అకౌంట్లో పడే పడే పైసలు ఆగిపోతాయని ఎవరునుకున్నారు? అన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లాక్షా యాభై వేల కోట్లు వెదజల్లి.. కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని అనుకున్నారన్నారు. మందుబిల్లల కోసం కొడుకులు, కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవరు ఊహించారని.. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటాయని ఎవరనుకున్నారు..? మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు? అంటూ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు.

## బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..

### హైకోర్టు ఆదేశాలపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ, నవంబర్ 27**: బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును బంగ్లాదేశ్ జెండాను అవమానపరిచారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై హిందువులు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనట్లు తెలుస్తోంది. ఇస్కాన్ కార్యకలాపాలపై బంగ్లాదేశ్ హైకోర్టు దృష్టి సారించగా, దేశంలో శాంతి భద్రతల పరిస్థితిపై గురువారం ఉదయానికి నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలిచ్చింది. ఉద్రిక్తతలు పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారి ంచాలని పేర్కొంది. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొని బంగ్లాదేశ్ జెండా పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

### నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?

### కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, నవంబర్ 27 :** ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బంధిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

## వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు వినిపించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చాలనే వాదనలు వినిపించాయి.దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరును మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పులు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది.వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27 మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది.కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్ధతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.దాని ప్రకారం హనుమకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు.

ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేదన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు.

# డిసెంబర్ 1 తేదీన సిపిఎం బహిరంగ సభ జయప్రదం చేయాలి

## బాల్ నర్సయ్య



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..** మర్పడగ,సిరిసనగండ్ల, కొండపాక గ్రామాలలో హమాలి కార్మికుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ అమ్ముల బాల్ నరసయ్య అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 1 న గజ్వేల్ లో సిపిఎం జిల్లా మహాసభల జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని1,2 తేదీల్లో సిపిఎం సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతాయని ఈ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు, అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టిస్తున్నారని, అమాలి అమలు కోసం ప్రతి ఒక్కరూ పోరాటాలకు రావాలని కోరారు, ఒకటవ తేదీన బహిరంగ సభ, రెండవ తేదీన ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాములు హాజరవుతున్నారని తెలిపారు, ఈ బహిరంగ సభకు ఉమ్మడి మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాటోజు రవీంద్ర చారి, నాయకులు కొమురయ్య, లింగయ్య, మల్లేశం, ఎల్లయ్య, నరసయ్య, ఐలయ్య, కనకయ్య, రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా** కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని నీలాద్రిపేట గుత్తి కోయ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కరకగూడెం మండలం నీలాద్రి పేట వలస గిరిజన గుత్తికొయ గ్రామంలో కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం జరిగింది.ఆదర్శ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నీలాద్రి పేట గ్రామంలో నివసించే గ్రామస్తులకు దుస్తులు,బెడ్ షీట్స్,చాపలు,వాటర్ బాటిల్స్,డోర్ కర్టెన్స్,బ్యాగులను కరకగూడెం పోలీసులు పంచడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస గుత్తి కోయ గ్రామస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు పాటుపడాలనే ధ్యేయంతో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.అభివృద్ధి నిరోధకులైన నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎలాంటి సహాయ,సహకారాలు అందించకూడదని సూచించారు.ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారికి తెలియజేసి ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు తో పాటు కరకగూడెం ఎస్సై రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : డిఎస్పీ సతీష్ కుమార్




**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా** పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరం ఏర్పాటులిజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోలీస్



స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈసిజీ,గైనకాలజీ,బీపి,షుగర్,దంత సమస్యలు,కళ్ళపరీక్షలు,ఆర్థోపెడిక్,యురాలాజీ,ఫిజియోతెరపి,గుండె సంభంధిత పరీక్షలు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు.చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని,అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల జిల్లాలో కొంతమంది పోలీస్ అధికారులు సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని దృష్టికి వచ్చి సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల దృష్ట్యా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈ రోజు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.మొత్తం 120 మంది సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ వినయ్ కుమార్,ఎస్సైలు సుమన్,సురేష్, రాజశేఖర్,రాజేష్,యాయతి రాజు,జీవన్ రాజు,అశ్వారావుపేట సీఐ కరుణాకర్,వైద్య నిపుణులు ముక్కంటేశ్వర రావు, యుగంధర్ రెడ్డి,కోరా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి 30 కోట్లకు ఎసరు...

### -ఫోర్జరీ డాక్యుమెంట్లతో వైకాపా నేత స్వాధీనం.....



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం..** ప్రశ్నిస్తున్న తనను చంపేస్తాం లేపేస్తాం అంటున్న వైనం ప్రజా విజ్ఞప్తుల ద్వారా జిల్లా కలెక్టర్ కువిజ్ఞప్తి తిరుపతి జిల్లాశ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు నడిబొడ్డులోసర్వే నెంబర్134/25 .98 సెంట్లు135 /18. 24 సెంట్లు విస్తీర్ణం కలిగినప్రభుత్వ భూమి3ఎకరాల విస్తీర్ణం ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం సుమారు రూ 30 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి అధికారుల అండదండలతో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఆక్రమించడం జరిగిందనిస్థానికులు వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ కువిజ్ఞప్తి చేశారుదీనికి సంబంధించిన వివరాలివి.వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ నేతల అండదండలతో అధికారుల సహకారంతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి కునాటి రమణయ్య దాదాపురూ 30 కోట్లు విలువ గల 3ఎకరాలుకలుపు కొని ఏకంగా నిర్మాణాలు చేసుకున్నారని ఫిర్యాదు చేశారు.గతంలో ఈ విషయమై మండల రెవెన్యూ అధికారులదృష్టికి తెచ్చానన్నారు కానీ వారు పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు గతంలో ఈ విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికిన్యాయం జరగలేదన్నారు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని పేద వర్గాలకు పంపిణీ చేయాలని కోరారు.ఈ విషయమై ప్రశ్నిస్తున్న తనను ఫోన్లో చంపేస్తాం లేపేస్తాం అంటూ బెదిరిస్తున్నారని వెంకటేశ్వర్లుతెలిపారు ఆయన వల్ల తనకు ప్రాణహాని ఉందని కాపాడాలని విజ్ఞప్తి చేశారు

# లచ్చిరెడ్డి ని కలిసినా రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ




**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,** టి జి ఈ జె ఏ సి స్టేట్ చైర్మన్ లచ్చిరెడ్డి ని కలిసినా రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ మరియు సిద్దిపేట్ జిల్లా జేఏసీ ప్రెసిడెంట్ పొనమల్ల యాదగిరి డిసెంబర్ 9 నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పే స్కేల విధానాన్ని అమలు చేయాలని అసెంబ్లీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గురించి చర్చ జరపాలని వినతి పత్రం అందజేయడం జరిగింది దీనికి లచ్చిరెడ్డి సార్ గారు సానుకూలంగా స్పందించి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క విషయం ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంది త్వరలో మీరు తీపి కబురు అందుకుంటారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జైన నవీన్ కుమార్ భూ సేకరణ డివిజన్ ప్రెసిడెంట్ పోతుల నర్సింలు , డివిజన్ కార్యదర్శి గుండాల సాయి బాబా, పోతుల రాజమల్లు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఔట్సోర్సింగ్ స్టేట్ జేఏసీ చైర్మన్ రాజిరెడ్డి, దీపక్ స్టేట్ జాయింట్ సెక్రటరీ ,రతన్ స్టేట్ ఈసీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు

# దుద్దెడ గ్రామానికి చెందిన శ్యామల కు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నూనె కుమార్



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్...** నిరుపేద మధ్యతరగతి వారు ఏదైనా అనారోగ్య బారిన పడి ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లయితే మమ్మల్ని సంప్రదిస్తే సీఎంఆర్ఎఫ్, ఎల్ ఓ సి ద్వారా లబ్ది జరిగే విధంగా చూస్తామని కొండపాక బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. దుద్దెడ గ్రామానికి చెందిన కుసుంబా శ్యామలకు 30 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును నూనె కుమార్ అందజేశారు. సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు బాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, నాయకులు నవీన్, బాకీ నవీన్, సాయి, రాజు, రాకేష్, మల్లేశం పాల్గొన్నారు

# ఏపీ సీఎంకు తిరుపతి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.....





**మన ప్రజా ప్రతినిధి. ఏర్పేడు మండలం.** నారావారి పల్లెలో సోదరుడు రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనటానికి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతిరుపతి, నవంబర్ 27: నారావారి పల్లె నందు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనడానికి బుధవారం సాయంత్రం 6.35 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సాదర స్వాగతం లభించింది.టీటీడీ ఈవో శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ సివి ఎస్వో శ్రీధర్, అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఆరని శ్రీనివాసులు, భాను ప్రకాష్, ఎంఎల్ఏ థామస్, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేష్ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి నారావారి పల్లెకు రోడ్డు మార్గాన బయలుదేరారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మౌనం వీడాలి...




తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణని వెంటనే అమలు చేయాలి...

పాతగుట్ట ఎస్.కె.ఆర్ ఫౌంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పిఎస్ మండల కమిటీ సమావేశానికి జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ అధ్యక్షత జరిగింది...

ముఖ్య అతిథులుగా:- ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో ఈ రోజు మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్దానికి సిద్ధం కావాలి అనంతరం ఎమ్మార్పిఎస్,ఎంఎస్పీ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది యాదగిరి గుట్ట మండల కమిటి అధ్యక్షులుగా:ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ అధికార ప్రతినిధి:వద్దిగాళ్ళ రాజు మాదిగ ప్రధాన కార్యదర్శి:బోల్లారం నాగరాజు మాదిగ ఉపాధ్యక్షులు:గోపి నాగరాజు మాదిగ.. యాదగిరిగుట్ట మండల కమిటి అధ్యక్షుడు:సుంచు ప్రేమ్ మాదిగ అధికార ప్రతినిధి: మాటూరి శివ ప్రధాన కార్యదర్శి:బూడిద సమ్మయ్య..అనంతరం రాజాపేట మండలంలో ఆర్.ఎన్.బి గెస్ట్ హౌజ్ లో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, % జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, జాతీయ నాయకులు ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్ మాదిగ,ఎర్రగుంట ప్రభాకర్, చల్లూరి శ్రీను, కోయ ఉపేందర్, కోయ రాజు, కోయ మధు, ఇటికాల గణేష్ తదితరులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర రెవిన్యూ , స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్



**మన ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.** తిరుపతి మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా నేటి బుధవారం ఉదయం వి ఐ పి విరామ సమయంలో తిరుమల శ్రీవారిని రాష్ట్ర రెవిన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ దర్శించుకున్నారు. అనంతరం నారావారిపల్లి లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించుటకు వెళ్ళనున్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను పరమర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు



**మన ప్రజాప్రతినిధి మిర్యాలగూడ నియోజకవర్గం**

నల్గొండ ఐకాన్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న మిర్యాలగూడ పట్టణం వినోబా నగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోడిరెక్క శౌరి మరియు మిర్యాలగూడ పట్టణానికి చెందిన వీరస్వామి మరియు ఈదులగూడకి చెందిన జె. లింగయ్య మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నల్గొండ హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది.. అనంతరం వైదులతో మాట్లాడుతూ వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు

# ఆస్థిపన్నును నూటికి నూరు శాతం వసూలు చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మన ప్రజా ప్రతినిధి నల్గొండ జిల్లా**

నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ అన్ని విభాగాల సిబ్బంది,వారి విధులు తెలుసుకున్నారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ద్వారా వసూలు చేసే ఆస్తి పన్నుకు సంబంధించి నూటికి నూరు శాతం వసూలు చేయాలని, ముఖ్యంగా మున్సిపాలిటీ ద్వారా ఆదాయం వచ్చే కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.మున్సిపాలలిటీ పరిధి లో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెయిడ్ లైసెన్సులకు సంబంధించి 100 శాతాన్ని వసూలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీ ద్వారా చేపట్టిన పనులన్నీటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిందిగా ఆదేశించారు.నల్గొండ మున్సిపాలిటీకి జిల్లా యంత్రాంగం తరపున నూటికి నూరు శాతం సహకారాన్ని అందిస్తామని ఆమె తెలిపారు.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ శైలజ, స్థానికత తహసిల్దర్ శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన. రాష్ట్ర. అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి...



**మన ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం.** 26-11-2024 మంగళవారం రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు అనిగాని సత్య ప్రసాద్ తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన వారికి శాలువాగప్పి సత్కరించి పూల బొకే తో స్వాగతం పలికిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. ఈ కార్యక్రమంలో భారీగా తరలివచ్చిన కూటమి నాయకులు.

## టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడుకి పాలాభిషేకం చేసిన తిరుపతి స్థానికులు....



**మన ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.** తిరుమల శ్రీవారికి తిరుపతి స్థానికులకు ఉన్న అనుబంధాన్ని విడగొట్టినందుకు వైకాపా ప్రభుత్వాన్ని తిరుపతి ప్రజలు పడగొట్టారు...
తిరుపతి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ గెలిచిన వెంటనే తిరుమల శ్రీవారి దర్శనాన్ని కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న తిరుపతి ఎన్డీఏ కూటమి నేతలు..తిరుపతి ప్రజలకు ప్రతినెలా మొదటి మంగళవారం తిరుమల శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తూ టిటిడి ధర్మకర్తల మండలి మొట్టమొదటి సమావేశంలో ప్రకటించిన చైర్మన్ బి ఆర్ నాయుడు. కి ,ఎన్డీఏ కూటమి నేతల చిత్రపటాలకు తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి తిరుపతి నగర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేసిన తిరుపతి ఎన్డీఏ కూటమి నేతలు ఈ కార్యక్రమంలో. భారీగా స్థానికులు పాల్గొన్నారు.

## సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి. కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు......... సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 27.**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పేదల కోసం నిరంతరం పనిచేసిన కామ్రేడ్ పోటు ప్రసాద్ అకాల మరణం కమ్యూనిస్టులు పార్టీకి , ప్రజలకు తీరని లోటు అని ఆయన ఆశయం కోసం పని చేయటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు పోటు ప్రసాద్ మరణానికి నివాళులు అర్పిస్తూ సిపిఐ సత్తుపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ తన తుది శ్వాస వరకూ కమ్యూనిస్టు పార్టీలో ఉండి ఎర్రజెండా ఆశయాన్ని ముందుకు తీసుకు పోయిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పోటు ప్రసాద్ అని విద్యార్థి దశ నుండి ఏ.ఐ.ఎస్.ఎఫ్ కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసి దశల వారీగా ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఎదిగి అనేక పోరాటాలకు నాయకత్వం వహించి తాను మరణించే వరకు కూడా కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల కోసం సభ్యత్వాలు చేర్పించడం కోసం నిర్విరామంగా కృషి చేయడం జరిగిందని ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు పేద ప్రజలకు కార్మిక వర్గానికి తీరని లోటు అని ఆయన నడిచిన బాటలో నడుస్తామని సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమల్ల యోబు,. పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ,కృష్ణవేణి, కృష్ణ జ్యోతి ,శ్యామల ,ఇతర మండలాల నాయకులు రామలక్ష్మి ,షేక్ రంజాన్ బి, లాల్ మహమ్మద్, పెనుబల్లి మండల కార్యదర్శి కమ్యూనియన్ సుధాకర్ కల్లూరు మండల కార్యదర్శి గ్రామాల దయాకర్ వేము రాంబాబు తల్లాడ మండల కార్యదర్శి రమేష్ సీనియర్ నాయకులు నల్లమోతు నరసింహారావు వెంకటేశ్వర్లు రాయప్ప సింగరేణి కార్మిక సంఘం నాయకులు సుధాకర్ నరసింహారావు భీమయ్య చారి ఖైత వెంకటేశ్వర్లు సూర్య ప్రకాష్ భరణి కిషోర్ వెంకటేశ్వరరావు అప్పారావు నరసింహారావు ఆర్టీసీ నాయకులు తిరుపతయ్య రాంబాబు మౌలానా ఆటో యూనియన్ నాయకులు ఎస్కే యాకూబ్ షౌకత్ సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన అనేకమంది కార్యకర్తలు నివాళులర్పించారు

## పోటు ప్రసాద్ మృతి కి బీసీ హక్కుల సాధన సమితి ఘన నివాళి



**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసి రాష్ట్ర నాయకులు పోటు ప్రసాద్ మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. విద్యార్థి దశ నుండే అభ్యుదయ భావాలు కలిగి తన తండ్రి పోటు రాఘవయ్య బాటలో, అలాగే తన నాయనమ్మ పోటు ఎర్రమ్మ ఆశయ సాధనలో ముందుకు నడుస్తూ విద్యార్థి, యువజన నాయకుడిగా కార్మిక నాయకుడిగా నిరంతరం ప్రజల వెంటే ఉంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని 2000 సంవత్సరంలో జరిగిన బషీర్ బాగ్ విద్యుత్తు పోరాటంలో లాఠీ దెబ్బలతో రక్తం చిందుతున్నా మడమ తిప్పని యోధుడు ప్రసాద్ అని, అనేక భూ పోరాటాల్లో ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని కామెడి నల్లమల్ల గిరి ప్రసాద్,పువ్వాడ నాగేశ్వరరావు టీవీ చౌదరి ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని ఆయన మృతి భారత కమ్యూనిస్టు పార్టీకే కాక యావత్ వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని ప్రసాద్ మృతికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు సంతాపం తెలిపిన వాడలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉన్నారు

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి విశ్వవ్యాప్తం చేయాలి

### రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు చిట్యాల ఐలమ్మశ్వేత



**మఠంపల్లి. (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)**
రజాకార్ల, పెత్తందారీ భూస్వామ్య వ్యవస్థపై పోరాటం చేసిన సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి విశ్వవ్యాప్తం చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు శ్వేతఐలమ్మ అన్నారు. మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన సన్నిధిన ఉన్న మట్టపల్లి రజక సత్రం నందు బుదవారం నిర్వహించిన రజక కులస్తుల కార్తీక బోజనాల కార్యక్రమాలలో శ్వేత ఐలమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.... మహిళలుఅన్ని రంగాలలో రాణించాలని, ఆమె పోరాట స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ ప్రశ్నించేహక్కు అలవర్చుకోవాలన్నారు. రజక కులస్తులు ఐకమత్యం తో కలిసిమెలిసి ఉండి అన్ని రంగాలలో రాణించాలన్నారు. మట్టపల్లి పుణ్యక్షేత్రం లో ఐలమ్మ పేరుతో రజక కుల సత్రం భవనం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం కమిటి సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులు రిటైర్ ఎమ్ వి ఐ ఇన్స్పెక్టర్ రాచకొండ బాబు, పిల్లుట్ల శ్రీనివాస్, మట్టపల్లి రజక సత్రం కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, కోశాధికారి దుగ్గి వర్మ, సట్టు నాగేశ్వర్ రావు, పొనుగోటి కోటయ్య, చికుళ్ల లింగయ్య రేపాకుల గంగా శంకర్, చిలకరాజు శ్రీను,ఇందిరాల రామక్రిష్ణ నాగరాజు, అల్వాల ఉపేందర్, దుగ్గి ఉషశ్రీ అంజి, వడ్లాణ పు శ్రీను కమిటి సభ్యులు రజక కులస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు పై అక్రమ కట్టడాలు కాలనీవాసులకు ఇబ్బందులు





**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 27,** మెదక్ జిల్లా చేగుంట లో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ జి ఓ కాలనీవాసులకు ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కబ్జా చేసి కాలనివాసులకు తమ వాహనాలను రాక పోకలకు ఇబ్బంది దుస్థితి ఏర్పడింది అని కాలనీ వాసులు తెలిపారు . వివరాలు ఇలా ఉన్నాయి,చేగుంట లో ఎన్ జి ఓ కాలనీ కి వెళ్లే రోడ్డును దౌర్జన్యంగా ఒక వ్యాపారవేత్త లోకల్ లీడర్ల అండదండతో ఆక్రమించి మోరి పై అక్రమ నిర్మాణం ఇటీవల ఏర్పాటు చేశారు., ఇట్టి విషయం పై కాలనీ వాసులు పంచాయతీ ఈ ఓ (పంచాయతీ సెక్రటరీ ) కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రోడ్డును ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీ సెక్రటరీ నరేష్ (ఈ ఓ )వివరణ కోరగా , గత పంచాయతీ ఈవోగా పనిచేసిన అధికారి అట్టి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారు, ఇప్పుడు నేను కొత్తగా వచ్చాను దీని పైన ఎన్ జి ఓ కాలనీ వాసులు పిర్యాదు చేశారు, దీని పై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారూ

## అర్థరాత్రి ఆవారాగా తిరుగుతున్న 84 మందికి కౌన్సిలింగ్



**మన ప్రజా ప్రతినిధి నల్గొండ జిల్లా** అర్ధరాత్రి నల్గొండ పట్టణం లో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారి ఆదేశానుసారం, నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి గారి పర్యవేక్షణలో వన్ టౌన్, టూ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు సిఐలు 12 మంది ఎస్సైలు, 80 మంది కానిస్టేబుల్ మొత్తం 10 చెకింగ్ బృందాలుగా 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేసి, రోడ్లపై తాగి అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 84 మందిని అదుపులోకి తీసుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో వారి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇకనుండి అర్ధరాత్రి అరుగుల మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న మరియు అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని ఇకనుండి రెగ్యులర్గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. నల్లగొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీనికి పట్టణవాసులు సహకరించాలని అన్నారు. అనంతరం తాగి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్బి డీఎస్పీ రమేష్,డీఎస్పీ శివ రాం రెడ్డి,సిఐలు రాజశేఖర్ రెడ్డి, డానియల్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కలెక్టర్ పై చేసిన వ్యాఖ్యలు దొరతనానికి, అహంకారానికి నిదర్శనం: ఎస్. ఐ.ఆర్.జి.వై.ఎఫ్ నేత చీళ్ళ



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 27.**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఎస్.ఐ.ఆర్.జి.వై.ఎఫ్ నేతలు బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల కలెక్టర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సన్నాసిని కలెక్టర్ గా పెట్టింద్రు అని సిరిసిల్ల కలెక్టర్ ను ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన దొర దురహంకారాన్ని తెలియజేస్తున్నాయని ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ళ నాగేశ్వరరావు, పసల ఏడుకొండలు తెలియజేశారు. తండ్రి కేసీఆర్ ను ప్రగతి భవన్, ఫామ్ హౌస్ కు పరిమితం చేసి కేటీఆర్ చేసిన నియంతృత్వ పాలనకు విసుగు చెందిన తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ను ప్రతిపక్షానికి పరిమితం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీ రాగానే అవినీతి సొమ్ముతో దుష్ప్రచారం మొదలుపెట్టి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు సున్నా (0)సీట్లతో ఘన సన్మానం చేసినా పద్ధతి మార్చుకోవడం లేదని చీటికిమాటికి ప్రెస్ మీట్ లు పెట్టే ఉద్యోగ సంఘాలు ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు..

## మహబూబ్ అలీ జ్ఞాపకార్థం స్టేజి పోడియం బహుకరణ

### -ఉన్నత పాఠశాలకు ఎం.డి.జాహాంగీర్ బాబా బహుకరణ





**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనిటేకులసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్టేజ్ పోడియంను క్రీ.శే.యం.డి. మహబూబ్ ఆలీ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు యం.డి. జహాంగీర్ బాబా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అనంతరం టేకుల సోమవారం గ్రామ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నారగొని శేఖర్, నారగొని వెంకటేష్, నారగొని రాజు, బొల్లెపల్లి వినయ్, పాల్గొన్నారు.

## మహా పాదయాత్రకు తరలి వెళుతున్న ఉద్యమకారులు

### -తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు కరీంనగర్ జిల్లాలో నిర్వహించు తెలంగాణఉద్యమకారుల మహా పాదయాత్రకు తరలి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రామన్నపేట మండల తెలంగాణ ఉద్యమకారులు. కరీంనగర్ జిల్లాలో రెండు రోజులు నిర్వహించి మహా పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు వేలాది తెలంగాణ ఉద్యమకారులతో మహా పాదయాత్రను నిర్వహిస్తున్నారు. ఈ మహా పాదయాత్ర తెలంగాణఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారులందరూ ఈ మహా పాదయాత్ర ను నిర్వహిస్తున్నామని తెలంగాణఉద్యమకారుల రాష్ట్ర కో కన్వీనర్ శీలంస్వామితెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్దేశంతో కరీంనగర్ నుండి వేములవాడ వరకుమహాపాదయాత్ర కు వేలాదిమంది తెలంగాణఉద్యమకారులమహాపాదయాత్రను తెలంగాణ ఉద్యమకారులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రాక ముందుకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడానికి కాలయాపన చేయడం వలన కరీంనగర్ జిల్లాలో ఈ మహాపాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య,తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గందమల్ల బాలయ్య,ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళ అధ్యక్షురాలు గందమల్ల మల్లమ్మ, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్, బత్తిని రవి,మల్లం వెంకటేశం,యూసుఫ్, బత్తిని సహదేవ్,శీలం తదితర తెలంగాణ వాదులు ఈ పాదయాత్రకు తరలి వెళ్తున్నారు.